PLATINUM JUBILEE YEAR
Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడు
ప్రచురణ: నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి:76 సంచిక:1 7.1.2005 శుక్రవారం 12పేజీలు విడిప్రతి : రూ.3.00

డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు
♦ బర్త్ డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్ టుగెదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
♦ ప్రతి రోజు వివిధ రకాల వెజ్ & నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ. 160/-లకే
మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే
మీ డి.ఆర్.ఉత్తమ ★ ★ ★ హోటల్
DR UTTHAMA HOTEL
23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

*శవాలతో ఇద్దరు పిల్లల సహజీవనం మనసు కలచి వేసే విషాదం!*

# చావు భయమే వారిని చంపింది!

రెండు శవాలను ఇంట్లో వుంచుకుని నాలుగున్నర నెలలకు పైగా సహజీవనం చేసిన ఇద్దరు చిన్న పిల్లల విషాద కథనం ఒక్క నెల్లూరు జిల్లానే కాక మొత్తం రాష్ట్రాన్నే కలిచి వేస్తున్నది. నూతన సంవత్సరం తొలిరోజు ఒక పీడకల వలె బయట పడిన ఈ ఘోర సంఘటన సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. మూడు నాలుగు రోజుల పాటు నెల్లూరు టౌన్‌లో చాలామంది రాత్రిపూట నిద్ర లేకుండా భయం భయంగా గడిపారు. టివి ఛానళ్లలో ఆ దృశ్యాలు చూసిన పసి పిల్లలు భయంతో వణికి పోయారు. ఎవరింట్లో చూసినా దీనిపైనే చర్చ. ఇటీవలి కాలంలో ఇంతగా జనాన్ని కదిలించిన నేర సంఘటన మరొకటి లేదు.

అసలు ఆ ఇంట్లో ఏమి జరిగింది? వారం తర్వాత కూడా ఈ చిక్కు ప్రశ్నకు ముడి వీడడం లేదు. విడవలూరు మజరా వడ్డిపాళెంకు చెందిన సాయిలీల

**ఇవి హత్యలు కావు - ఆత్మహత్యలూ కావు! ఎవరో చేతబడి చేసి చంపుతారనే భయంతో తిండి, నీళ్లు, మందు, మాకు లేకుండా జరిగిన ఘోర మరణాలు**

అనే మహిళ రెండు సంవత్సరాల క్రితం పప్పులవీధికి పడమరగా వుండే ప్రకాష్ నగర్‌లో ఒక ఇంట్లో బాడుగకు చేరింది. ఆమె భర్త బెల్లంకొండ కృష్ణయ్య కెవిసి జూనియర్ కాలేజీలో బోటనీ లెక్చరర్. అయితే జాండిస్ వ్యాధి ముదిరి, సరైన వైద్యం లేక మూడు సంవత్సరాల క్రితం మరణించాడు. ఆమెకు ముగ్గురు పిల్లలు. పెద్దవాడు అరుణ్‌కుమార్, రెండవ సంతానం ప్రియ; మూడవ బిడ్డ వెంకటేష్. కృష్ణయ్య మరణించే నాటికి అరుణ్ కుమార్ పదవ తరగతి; వెంకటేష్ ఐదు, ప్రియ ఆరవ తరగతులలో చదివే వారట. సాయిలీల కానీ, ఆమె కుటుంబీకులు మొత్తం కానీ ఒక విధమైన ఉన్మాదులు. తమను ఎవరో చేతబడి చేసి చంపుతారన్న భయం వారి కుటుంబం మొత్తంలో వుంది. రెండు తరాలుగా కొనసాగుతూ వుంది. సాయిలీల, కృష్ణయ్యల వివాహం మేనరికంతో జరి

కొరవ 6వ పేజీలో



యాదృచ్ఛికంగా ఈ దుర్ఘటన బయటపడకుంటే - ఈ పిల్లలిద్దరు కూడా శుష్కించి, శుష్కించి చనిపోయి వుండేవారు.

# టెండర్ల కేసులో "సుప్రీం" మలుపు!

నీటి పారుదల ప్రాజెక్టుల టెండర్ల విషయంలో హైకోర్టు రివ్యూ పిటిషన్ నిర్ణయాన్ని సమగ్రంగా విచారించడానికి సమ్మతించింది సుప్రీం కోర్టు. దానికి అనుగుణంగా టెండర్ల అమలుపై దీర్ఘ కాలిక స్టే విధించింది. రాష్ట్ర ప్రభుత్వము, సంబంధిత తొమ్మిది మంది కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి రెండవ వారంలో ఏదో ఒక తేదీన కేసు విచారణకు వస్తుంది. అప్పట్లోగా ఈ నోటీసులకు సమాధానం చెప్పవలసి వుంటుంది. ఒకసారి తీర్పు వెలువరించిన తర్వాత దాన్ని సవరించుకునే అధికారం హైకోర్టుకు వుంటుందా లేదా అన్న న్యాయపర ప్రశ్నపై విచారణ జరుగుతుంది. జమీన్‌రైతు సంపాదకుడు దాఖలు చేసిన

**జమీన్‌రైతు సంపాదకుడి స్పెషల్ లీవ్ పిటిషన్ అనుమతి;**
**పనులపై దీర్ఘకాలిక స్టే; ప్రభుత్వానికి నోటీసులు!**

స్పెషల్ లీవ్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు న్యాయమూర్తులు ధర్మాధికారి, మాథుర్‌లు ఈ ఆదేశాలు వెలువరించారు.

దీనితో గత ఐదు నెలలుగా టెండర్ల విషయంలో నడుస్తున్న న్యాయ పోరాటం కీలక మలుపు తిరిగినట్లైంది. రాష్ట్ర ప్రభుత్వం నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం కోసం తొమ్మిది మంది కాంట్రాక్టర్లను ఎంపిక చేయడంపై జమీన్ రైతు సంపాదకుడు హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దానిపై విచారణ జరిపిన హైకోర్టు నవంబరు 18 తేది తొలి తీర్పు వెలువరిస్తూ ఈ ఎంపిక సక్రమం కాదని; అయితే ప్రాజెక్టుల నిర్మాణానికి ఆటంకం కల్గే పరిస్థితులు వున్నందు వల్ల ఆ తొమ్మిది మందిని కొనసాగిస్తూనే వారితో పోటీ పడడానికి సిద్ధపడే కొత్త కాంట్రాక్టర్లకు కూడా అవకాశం ఇచ్చి, ఆ తర్వాతే టెండర్లు పిలవాలని; అంత వరకు అన్ని పనుల కేటాయింపు నిలిపి వేయాలని; ఒకవేళ అప్పటికే ఆ తొమ్మిది మంది కాంట్రాక్టర్లకు ఇచ్చి వుండిన పనులను రద్దు చేయాలని తీర్పు చెప్పింది. ఈ తీర్పుపై ఆ కాంట్రాక్టర్లు హైకోర్టులో ఒక రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. తమకు కేటాయించిన పనులను తాము అప్పటికే

కొరవ 7వ పేజీలో

కోస్తా ప్రాంతాల అన్ని రకాల కట్టడాలకు అనువైనది... అత్యంత పటిష్టమయినది... శక్తి వంతమైనది...
కరోజన్, క్లోరైడ్స్ మరియు సల్ఫేట్ తాకిడి నుండి మీ ఇంటిని సురక్షితంగా కాపాడేది...

పెన్నా సిమెంట్ వారి
పెన్నా సురక్ష ™
Penna Cement Industries Limited
Plot No. 703, Sriniketan Colony, Road No. 3, Banjara Hills, Hyderabad - 500 034. Phone: 91-40-23353945, 23353950, 2335395
Fax: 91-40-23353951 Website: www.pennacements.com, E.mail: marketing@pennacements.com

## ఎంపిసి టోపీ

కవర్ పేజీ తరువాయి

సునామీ మూలంగా చనిపోయిన వారి కుటుంబీకులను పరామర్శించారు. బోట్లు వలలు కోల్పోయిన వారిలో కొందరికి కొత్త వాటిని అందించి ఊరడించారు. 327 మంది ఉప్పెన బాధిత కుటుంబాలకు ఆహార భద్రతా పథకం క్రింద 50 కిలోల వంతున బియ్యాన్ని, 100 రూపాయల నగదును గవర్నర్ చేతుల మీదుగా అందజేశారు. ఒక్కొక్కటి రెండు వేల రూపాయల ఖరీదు కాగల 16 వలలను మత్స్యకారులకు పంచారు. ఈ సందర్భంగా మత్స్యకారుల నుద్దేశించి గవర్నర్ మాట్లాడారు. మనదేశంలో తుఫాన్లు సంభవిస్తుంటాయి. వాటిని ఎదుర్కోవడం తెలుసు. సునామీ రావడం కొత్త. ఇండోనేషియా సునామీ గూర్చి మనదేశానికి తెలియజేసి వుంటే ఇక్కడి మత్స్యకారుల ప్రాణాలు కాపాడేవాళ్లం. రాష్ట్రంలో 106 మంది చనిపోయారు. మత్స్యకారులు సునామీ మూలంగా పడిన ఇక్కట్లు ఏ రచయితా వర్ణించలేడు. సునామీ సంభవించగానే ప్రభుత్వం స్పందించింది. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు మీ దగ్గరకు వచ్చి కష్టాల్లో భాగం పంచుకొన్నారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి తీర ప్రాంతాల్లో ప్రకృతి వైపరీత్యాలు తట్టుకొనేందుకు శాశ్వత చర్యల గూర్చి ఆలోచిస్తున్నట్లు చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డి మాట్లాడుతూ సునామీ మూలంగా లక్షా 50వేల మంది మరణించగా వీరిలో లక్ష మంది జాలర్లేనన్నారు. ఆహార భద్రతా పథకం క్రింద నాలుగు నెలల పాటు కుటుంబానికి 50 కేజీల బియ్యం, 100 రూపాయల నగదు ఇస్తారన్నారు. ఇక సునామీ రాదు; రాకూడదనే మనమంతా కోరుకొందామన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి పనబాక లక్ష్మి, రాష్ట్ర చదువుల మంత్రి రాజ్యలక్ష్మమ్మ, జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు, ఎమ్మెల్యేలు ఆదాల ప్రభాకరరెడ్డి, పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్రీధర్, వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ విజయకుమార్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వరిగొండలో బాబిరెడ్డి గెలిచాడు

తోటపల్లి గూడూరు మండలం వరిగొండ-2 ఎంపిటిసి ఉప ఎన్నికలో కామిరెడ్డి దయాకర్‌రెడ్డి (బాబిరెడ్డి) బలపరచిన టిడిపి అభ్యర్థి నాశిన నాగులు 807 ఓట్లు సాధించి, 335 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇక్కడ పార్టీల కంటే వ్యక్తిగత బలాబలాలు బాగా పనిచేశాయి. బాబన్నగా పది మందిలో మంచి పేరు తెచ్చుకున్న బాబిరెడ్డి ఏ పార్టీలో వున్నా గుర్తింపే. లోలోపల అభిప్రాయ భేదాలున్నా దేశాన్ని కనిపెట్టుకొని వున్న ఎంపిటిసి గండవరం ఆదిశేషారెడ్డి సహకారం, కోడూరు చిన బాబిరెడ్డి వ్యూహాలు విజయానికి తోడ్పడ్డాయి. కాంగ్రెస్ పార్టీకి దిక్సూచిగా నిలచిన బాబిరెడ్డి సోదరుడు కామిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆ పార్టీ అభ్యర్థి జానా రామసుబ్బయ్యకు ఆంజనేయుడి వలె అభయ మిచ్చి కాంగ్రెస్ ఉనికిని నిలబెట్టాడు. ఇక బిజెపి అభ్యర్థిగా పోలంరెడ్డి రమణారెడ్డి విధేయతను దృష్టిలో వుంచుకొని ఓటర్లు 150 ఓట్లిచ్చి సరిపెట్టుకోమన్నారు. చింతోపు 3, 6వార్డుల ఫలితాలు దేశంకు అనుకూలమైనాయి. స్థానిక నాయకుడు మాగుంట రమణా రెడ్డి వేల్చూరి పెద వెంకయ్య, నెట్టంబాక సుజాతమ్మలను గెలిపించుకొని సోమిరెడ్డికి ఫోను చేశాడు. బొమ్మి సోదరులు చిన్న చెరుకూరు సర్పంచ్ ఉప ఎన్నికలో రాజకీయాలకు అతీతంగా తమ కుటుంబం నుంచి ఏకగ్రీవంగా సుమన్‌ను ఎన్నుకొని ఉమ్మడి మిత్రులుగా మిగిలారు.



తూపిలి పాళెం సముద్ర తీరంలో దెబ్బతిన్న బోట్లు, వలలు పరిశీలిస్తున్న గవర్నర్ సుశీల్‌కుమార్ షిండే. కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, చదువుల మంత్రి రాజ్యలక్ష్మమ్మ, గూడూరు ఎమ్మెల్యే పట్రా ప్రకాశరావు ప్రక్కన వున్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు జీతాలివ్వడం లేదు

జిల్లాలో ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్ల నిర్వహణను ప్రైవేటీకరించారు. ఈ నిర్వహణను చేపట్టిన కాంట్రాక్టర్లు, కార్మికులకు జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. జిల్లాలో సుమారు 40 సబ్ స్టేషన్లలో 200 మందికిపైగా కాంట్రాక్టు కార్మికులు పని చేస్తున్నారు. వీరందరికీ ప్రభుత్వం నిర్ణయించిన విధంగా కనీస వేతనాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. వీరికిచ్చే అరకొర జీతాలు కూడా గత నాలుగు నెలలుగా చెల్లించడం లేదు. దీనికి ప్రధాన కారణం ట్రాన్స్‌కోలోని కొందరు ఉన్నతాధికారులే. వీరు బినామీ పేర్లతో కాంట్రాక్టులు సంపాదించి నిర్వహిస్తుండడమే. కావలి డివిజనల్ స్థాయి అధికారి బినామీ పేరుతో మద్దూరుపాడు సబ్‌స్టేషన్ నిర్వహిస్తూ ఒక్కొక్క కాంట్రాక్టు కార్మికునికి 1500 రూపాయలిస్తుంటే ఇతను 1400 రూపాయలిచ్చి 2800 ఇచ్చినట్లు సంతకం చేయమని లేకుంటే పనిలో నుంచి తీసేస్తానని బెదరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. కాంట్రాక్టరు ఇవ్వాల్సిన డబ్బులు స్థానిక ఇంజనీరు ఎందుకిచ్చారు. అధికారులకు డబ్బులు ఇచ్చే అవసరం ఏమిటని తీగలాగితే డొంక కదలినట్లు అధికారులే బినామీ పేర్లతో కాంట్రాక్టర్ల అవతారమెత్తడం ఈ దారుణ పరిస్థితులు కారణమనొచ్చు. ట్రాన్స్‌కో సిఎండి జోక్యం చేసుకుంటే తప్ప ఈ పరిస్థితులు మారవు.

INDIAN OIL

**RKT పెట్రోలు బంక్‌కు మరో అత్యున్నత గుర్తింపు**

BUREAU VERITAS 1828

Certificate of Compliance
Awarded to
R.K.T.SERVICE STATION
NELLORE
Retail outlet of INDIAN OIL CORPORATION LIMITED.
Bureau Veritas
Certifies that the above retail outlet has been audited and found to be in accordance with the requirements
REFERENCE DOCUMENTS
IOCL STANDARD & NORMS
RS / RTP / TP-WO / 01
AUDIT SCOPE
QUALITY & QUANTITY AUDIT
CUSTOMER SERVICE AUDIT
TANK TRUCK (TT) AUDIT
FACILITIES AUDIT
Subject to the continued compliance with the IOCL Specifications by the retail outlet Certificate is valid for a period of Three years from :
12th December 2003
Issued at Mumbai on 13th December 2003 Signature :
Name : Richard Kazuba
Chief Executive for Bureau Veritas, India.
Contract No: HO/SALES/RTP/TPC/LT/01/03-04 Certificate No: IND.M.4.03.02.10.01.0529.773

కల్తీలేని పెట్రోల్, ఖచ్చితమైన కొలతకు ప్రజల మన్ననలు,
పలు ప్రభుత్వ అవార్డులు అందుకొన్న...

నెల్లూరు నగరంలో ఏకైక

**Q & Q స్టేషన్**

**Quantity = సరియైన కొలతలు**
**Quality = ఉన్నత స్థాయి నాణ్యత**

"బ్యూరో వెరిటాస్" వారి ఉన్నత స్థాయి గుర్తింపు, హోదాకు కారకులైన
మా కస్టమర్ దేవుళ్లకు సంక్రాంతి శుభాకాంక్షలు

**RKT సర్వీస్ స్టేషన్**

IOCL డీలర్, బోసు బొమ్మ దగ్గర, నెల్లూరు. ఫోన్ : 0861 - 2331334

... Offset Printing at Zaminryot Press, Nellore.